TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 | సంచిక : 07 | శనివారం, జూన్ 20, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

### మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికితే స్కూల్ పేర్లు

## బయటపెడతాం



**హైదరాబాద్:** రాష్ట్రంలో సోమవారం నుంచి విద్యార్థులు బడి బాట పట్టారు. చిన్నారులు సంక్షేమంగా, సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే స్కూల్ బస్సులు, ఆటోల ఫిట్‌నెస్ పరీక్షలూ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మైనర్లు డ్రైవింగ్ చేయడం, డ్రగ్స్ వినియోగించడం వంటి అంశాల పట్ల విద్యా సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు నగరంలోని పలు స్కూల్ యాజమాన్యాలతో కలిసి పలు కీలక విషయాలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.ఆ పరిస్థితి తీసుకురావద్దు : మైనర్లు డ్రైవింగ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని విద్యాసంస్థల యాజమాన్యాలకు రవీంద్రభారతిలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్‌పై విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే మైనర్ల స్కూళ్ల పేర్లను ప్రస్తావించే పరిస్థితి తీసుకురావొద్దంటూ హెచ్చరించారు.పాఠశాలలు డీ మెరిట్ విధానాన్ని పాటించాలి : మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే విద్యార్థుల వివరాలను నేరుగా సంబంధిత పాఠశాలలకు పంపుతామని, వారి ప్రగతి పత్రాల్లో నెగెటివ్ మార్కింగ్ ఇచ్చేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులుండే బస్సులకు డ్రైవర్లుగా ఉంటున్న వారి విషయంలో యాజమాన్యాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా

## ముందుకెళ్తున్నామని స్పష్టీకరణ

- యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ
- డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 15 వేల మందితో ప్రతిజ్ఞ
- తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- గవర్నర్‌తో కలిసి విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్లు పంపిణీ చేసిన సీఎం



**హైదరాబాద్ :** పదేళ్లలో విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ప్రభుత్వ, గురుకుల విద్యార్థులకు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా 15 వేల మంది విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషన్? కిట్ల పంపిణీని ప్రశంసించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.సామూహిక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్ : హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులకు 22 వస్తువులు, వసతి గృహ విద్యార్థులకు 10 వస్తు వులు, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో కూడిన కిట్లు అంది ంచారు. పాఠశాలలు, కళాశా లలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే సమున్నత లక్ష్యంతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా 15 వేల మంది విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. మంచి పని అందరూ స్వాగతించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు."ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం" - శివప్రతాప్ శుక్లా, గవర్నర్‌విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నాం : పదేళ్ల బీఆర్‌ఎస్? పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు..

### యువతకు ప్రధాని మోదీ 24 కోట్ల

## ఉద్యోగాలు బాకీ



**సంగారెడ్డి, జూన్19:** సంగారెడ్డి జిల్లాకు బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో జగ్గారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు.రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఏం చేశారో తాను వివరిస్తానని తెలిపారు. మరి12 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా అంటూ బీజేపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోదీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశామని చెప్పారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

### రాహుల్ పుట్టిన రోజున రైతు డిక్లరేషన్

## బొంద పెట్టిన రేవంత్ సర్కార్



**సిద్దిపేట, జూన్19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మ దినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శి ంచారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు.కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకు అని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు.పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన 235వ

## ఎస్ఎల్‌బీసీ సమావేశం.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో 2026--27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాం కర్లతో సీఎం చంద్రబాబు చర్చించారు. వ్యవసా య రంగం, ఎంఎస్ఎంఈలు , స్వయం సహాయ సంఘాలు, కౌలు రైతులకు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సం దర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్య వసాయ రంగానికి రూ.3,86,249కోట్ల రుణా లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు బ్యాంకర్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,17,357కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ.5,19,693కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రుణాల పంపిణీ 137 శాతం మేర ఉన్నట్లు సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలా పాలు మరింత విస్తరించేలా బ్యాంకర్లు సహకారం అందించాలని ఆయన సూచించారు. కాగా, ఎస్ఎల్‌బీసీ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో ఆశిష్ పాండే, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏవో బషీర్, నాబార్డ్ కేవీఎస్ ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

### గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు

## రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :** బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతిని మం జూరు చేసింది. 83 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూముల్లో మూసీ ప్రాజెక్టుకు అనుమతిచ్చింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ.533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు ఓకే చెప్పింది. అయితే మరోచోట రూ.533 కోట్ల విలువైన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి షరతు విధించింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజే శారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని అభివర్ణించారు.ముమ్మరంగా భూసేకరణ ప్రక్రియ : మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడుతున్నామని ఆయనకు వివరించారు. అందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కొద్దిరోజుల క్రితం కోరారు.జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో మహాత్ముడి సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞాన కేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మించనున్నారు. ఇందుకు రక్షణ శాఖ భూములు కూడా అవసరమైనందు వల్ల కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు చేయడంతో పనులు ముందుకు సాగనున్నాయ. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు.

## సోమవారం విచారణకు రండి

**- అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు**



పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు థియేటర్ యాజమాన్యానికి నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం నాడు కోర్టు ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ అల్లు అర్జున్‌తో సహా పలువురు నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. 2024 డిసెంబర్ 4న బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్ వద్ద వేలాది మంది అభిమానులు, ప్రేక్షకులు గుమిగూడారు. అదే సమయంలో హీరో అల్లు అర్జున్ స్వయంగా థియేటర్‌కు వస్తున్నారనే సమాచారంతో ఒక్కసారిగా అక్కడ అదుపు తప్పింది. అభి మానులు ఒకే లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడం తోఘోరమైన తొక్కిసలాట చోటుచేసుకుంది.

### మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు..

## కార్యకర్తలకు అండగా ఉంటాం



**హైదరాబాద్ :** మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శుక్రవారం మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో ఒకడు నేను గూండాను, రౌడీని అంటున్నాడు. నిన్ను కొట్టే రౌడీలు, గూండాలు మా దగ్గర కూడా చాలా మంది ఉన్నారని స్పష్టం చేశారు.ఏ రౌడీ వచ్చినా భయపడ వద్దని అవసరమైతే తానే అక్కడికి వస్తానని భరోసా ఇచ్చారు. పొరపాటున నాయకులు, కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటామని కార్యకర్తల్లో జోష్ నింపారు. అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది. హామీల అమలు ఇంకెప్పుడు చేస్తారని నిలదీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు, వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి తమ సమస్యలు, అభ్యర్థనలను వినిపించారు. ఈ సందర్భంగా వారు శుభకార్యాల ఆహ్వాన పత్రికలను అందజేయడంతో పాటు పలు ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.షాపూర్ నగర్‌లోని తన నివాసంలో ప్రజలను కలిసిన కూన శ్రీశైలం గౌడ్, వారి సమస్యలను ఓర్పుగా విని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచినీటి సరఫరా, ఆలయాలకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో సమస్యలపై అధికారుల దృష్టి సారించాలి: బొంగునూరి కిషోర్ రెడ్డి



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్-59 పరిధి 294 బహదూర్‌పల్లి డివిజన్‌లోని ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి అధికారులను కోరారు.ఇందిరమ్మ కాలనీ ప్రజలతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ముఖ్యంగా డ్రైనేజీలు ఎక్కడికక్కడ పొంగిపొర్లి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు.దీనిపై స్పందించిన కిషోర్ రెడ్డి, కాలనీలోని పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాలనీ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు ఏఆర్ సాదు యాదవ్, వేణు కుమార్, అమర్నాథ్ పటేల్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, నరేష్ రెడ్డి, కాశీనాథ్, సలీం భాయ్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏఎంఎస్‌యూ డిజైనర్ బుటిక్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 19:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎంఎస్‌యూ డిజైనర్ బుటికును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బుటిక్ యజమాని, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సుద్దు అమృతకు శుభాకాంక్షలు తెలియజేసిన హన్మంత్ రెడ్డి, వ్యాపార రంగంలో ఆమె మరింత అభివృద్ధి సాధించి విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, మహిళలు వ్యాపార రంగంలో రాణించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళా సాధికారతకు ఇటువంటి వ్యాపార సంస్థలు మరింత ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు మరియు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్‌ఏలకు శిక్షణ



**ఆదాబ్ సైబరాబాద్, గాజులరామారం :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్, గాజులరామారం సర్కిల్‌లో నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మహాదేవపురంలోని శుభమస్తు బ్యాంకెట్ హాల్‌లో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు పాల్గొన్నారు. జూన్ 25, 2026 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశ్యం, విధివిధానాలు, బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మరియు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యు.వెంకట్రాములు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడడంతో పాటు, జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా సహకరించాలని కోరారు.సవరణ ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అంశాలపై ఏజెంట్లకు సమగ్ర అవగాహన కల్పించిన అధికారులు, ఓటరు జాబితా పారదర్శకతను కాపాడేందుకు ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్, బీఎల్ఓ సూపర్వైజర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఆవుల మృతిపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆవేదన

**- బాధిత రైతును ఆదుకోవాలి.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**ఆదాబ్ సైబరాబాద్, కొత్తూరు :** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడెంలో రైతు రఘునందన్‌కు చెందిన ఎనిమిది ఆవులు, ఒక దూడ మృతి చెందిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన విషయం తెలుసుకున్న ఆయన సంఘటన స్థలానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.రైతు రఘునందన్ వివరాల ప్రకారం, అతని పశువుల షెడ్‌లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బుధవారం రాత్రి ముర్కుల దానా, పత్తి చెక్కలో నిర్లక్ష్యంగా యూరియా కలిపి అక్కడి నుంచి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం యూరియా కలిసిన విషయాన్ని గుర్తించని రైతు ఎప్పటిలాగే ఆ మేతను ఆవులకు వేయగా, దానిని తిన్న కొద్దిసేపటికే పశువులు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. ఊపిరాడక విలవిలలాడుతూ ఒకదాని తర్వాత ఒకటి కుప్పకూలాయి. ఈ ఘటనలో మొత్తం ఎనిమిది ఆవులు, ఒక దూడ మృతి చెందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పశువుల మృతి వల్ల రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వారిపై సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూనె, గ్యాస్ లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు

**- మహిళల ప్రతిభను అభినందించిన బీజేపీ సీనియర్ నాయకుడు వద్దేపల్లి రాజేశ్వరరావు**



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్-మేడ్చల్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన, వికసిత్ భారత్, జన కళ్యాణ్ కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ జిల్లాలోని మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో వినూత్నమైన ఆరోగ్యకర వంటల పోటీలు నిర్వహించారు.రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూనె, గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసే విధంగా పోటీలను నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.పోటీలలో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకత, వంట నైపుణ్యాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళల ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఆరోగ్యకరమైన వంట విధానాలపై అవగాహన పెంచడం అభినందనీయమన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.
అనంతరం పోటీలలో విజేతలకు గ్యాస్ వినియోగం లేకుండా వంట చేసుకునేందుకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్ తదితర బహుమతులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీకర్ రావు, మోతీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి, బీజేపీ సీనియర్ నాయకులు శోభారాజన్, నాగరాజు, సద్గుణ రెడ్డి, అంజిరెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నాయకత్వంలో బాలాజీనగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ యువతకు ఆదర్శప్రాయ నాయకుడిగా నిలుస్తూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు, కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ కోఆర్డినేటర్ మేకల సమేలు, ఏఎంసీ డైరెక్టర్ పనింద్ర కుమార్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్, రాజేష్ గౌడ్, రాజు ముదిరాజ్, బాబ్జి కుమార్, మల్లి బాబు, కొమ్ము బాబు, వనజ, స్వాతి రెడ్డి, కోమలి, సరోజ, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, జాన్ అన్న, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్ బాబు, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసాద్ బాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్, సోషల్ మీడియా విభాగం నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై నరేందర్ రెడ్డి ఫైర్

**- రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన**



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పట్టించు కోకుండా ఫీజులను భారీగా పెంచుతున్నప్పటికీ విద్యాశాఖ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంలను అధిక ధరలకు విక్రయిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు.ఫీజుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయకపోవడం వల్ల విద్యా సంస్థల యాజమాన్యాలు నిర్బంధం లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పలు డిమాండ్లను ప్రభుత్వ ముందుంచింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమ వసూళ్లపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీలతో తనిఖీలు నిర్వహించాలని కోరింది. నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయడంతో పాటు యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసింది.
అదేవిధంగా ఫీజు నియంత్రణ కమిటీని బలోపేతం చేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫీజులను క్రమబద్ధీకరించాలని సూచించింది. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోచుకుంటున్న విద్యా మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది.
విద్య ప్రతి చిన్నారి హక్కు అని, దానిని కార్పొరేట్ శక్తుల చేతుల్లో వ్యాపార వస్తువుగా మారనివ్వబోమని, తల్లిదండ్రుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వీరారెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ధనరాజ్ యాదవ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు





**ఆదాబ్ సైబరాబాద్, నిజాంపేట్ :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్ శనిగల ధనరాజ్ యాదవ్ మరియు శ్రీమతి ప్రణయ్ ధనరాజ్ యాదవ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి, కేసీఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షుడు, ఉద్యమకారుడు జలగం చంద్రయ్య, బిక్షపతి కుమార్ రెడ్డి, శివ ఆంజనేయులు, డబుల్ బెడ్‌రూమ్ బాచుపల్లి అధ్యక్షుడు సలీం భాయ్, అహ్మద్ భాయ్, మహిళా నాయకులు లలిత రెడ్డి, భారతి, యశోద, షాలిన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.నాయకులు ధనరాజ్ యాదవ్ దంపతులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, మరెన్నో సంవత్సరాలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ దంపతులు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిశ్రమలు మరిన్ని ఉద్యోగాలకు నాంది పలకాలి

**– ఉపాధి సృష్టిని బలోపేతం చేయాలన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలు సద్వినియోగం చేసుకుని స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో ప్రాంతీయ ఉపాధి కార్యాలయం , కూకట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎంవీబీఆర్‌వై లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఉద్యోగ జీవితాన్ని ప్రారంభిస్తున్న యువతకు తొలి దశలో ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు రూ.15 వేల వరకు ఒకేసారి ప్రోత్సాహక నగదు అందించడం ఈ పథకం ప్రత్యేకత అని వివరించారు. అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఉపాధి సృష్టిని వేగవంతం చేయడంతో పాటు దేశంలో అధికారిక ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కూకట్‌పల్లి (కేపీ) సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ జోన్‌తో కలిపి ఈ పథకం ద్వారా 242 మంది యజమానులు సుమారు రూ.2.39 కోట్ల ప్రోత్సాహకాలను పొందగా, 9,841 మంది ఉద్యోగులు సుమారు రూ.5.29 కోట్ల ప్రయోజనాలను పొందినట్లు తెలిపారు. పరిశ్రమలు, యువత ఉపాధి కల్పనలో చురుకుగా భాగస్వాములు కావడం అభినందనీయమని అన్నారు. తయారీ రంగంలోని సంస్థలకు నాలుగేళ్లపాటు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణకు ఈ పథకం దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తోందని, ఇక్కడి పరిశ్రమలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మరిన్ని ఉద్యోగాలను సృష్టించాలని కోరారు. యువతకు ఉపాధి, పరిశ్రమలకు ప్రోత్సాహం, దేశానికి అభివృద్ధి అనే త్రిసూత్రంతో ఈ పథకం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ సురేందర్ కుమార్, పీఎఫ్ ఉప కమిషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, ఎన్ఐసీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్, జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సాయి కిషోర్, అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన

**– ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రిలో అవగాహన సదస్సు**





**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై అవగాహన కల్పించేందుకు ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రి ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, ఉపాధి ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా యువత, ఉద్యోగార్థులు, సంస్థలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సృష్టికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. యువత ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పరిశ్రమల అభివృద్ధికి కూడా ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినోత్సవం

**– విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్, పుస్తకాలు, విద్యా కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు.
కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎం. సాయి కిరణ్, అనూప్ యూనియల్, సాద్విక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న గొల్ల జాన్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.
ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ, “విద్యార్థుల అభ్యున్నతే మా లక్ష్యం. వారి విద్యా ప్రయాణంలో తెలంగాణ ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది” అని పేర్కొన్నారు.

# ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి చెయ్యండి

**– అల్లాపూర్ మంత్రి అజారుద్దీన్‌కు వినతిపత్రం**
**– అందించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు**



యూసుఫ్‌నగర్‌లోని ముస్లిం స్మశానవాటికను అల్లాపూర్ డివిజన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా కేటాయించాలని కోరారు.

**ఆదాబ్ సైబరాబాద్, కూకట్ పల్లి :** అల్లాపూర్, యూసుఫ్‌నగర్ ప్రాంతాల్లోని ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి, నిర్వహణతో పాటు సర్వే నెం.18లో ఉర్దూ మెడికల్ స్కూల్ ఏర్పాటు అంశాలపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది.
ఈ బృందంలో మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, అలాగే స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా సర్వే నెం.18లో ఉర్దూ మెడికల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావాలని, ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మైనారిటీ సంక్షేమం, విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# “నేను సైతం” సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సైబరాబాద్ సీపీ సమీక్ష





**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్ :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన “నేను సైతం” సీసీటీవీ కెమెరాల పనితీరు, జియో ట్యాగింగ్ మరియు రీ-వెరిఫికేషన్ ప్రక్రియపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో మొత్తం 1,37,042 సీసీటీవీ కెమెరాల స్థితిగతులను జోన్‌ల వారీగా పరిశీలించారు. ఇందులో కూకట్‌పల్లి జోన్‌లో 53,424, శేరిలింగంపల్లి జోన్‌లో 42,475, కుత్బుల్లాపూర్ జోన్‌లో 41,143 కెమెరాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సీసీటీవీ కెమెరా సమర్థవంతంగా పనిచేసేలా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రీ-వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతు చేయించి, వాటి జియో ట్యాగింగ్ వివరాలను నవీకరించాలని ఆదేశించారు.
అదేవిధంగా ప్రజలు, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు తమ ప్రాంగణాల్లో రోడ్డు వైపు దృష్టి సారించేలా కనీసం ఒకటి లేదా రెండు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్ర, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహులుతో పాటు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జగదీష్ గౌడ్



**ఆదాబ్ సైబరాబాద్, శేర్లింగంపల్లి :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగదీష్ గౌడ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న శేర్లింగంపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్ మాట్లాడుతూ, గాంధీ కుటుంబం దేశ సేవ కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల కుటుంబమని పేర్కొన్నారు. ఉన్నత విద్య, విస్తృత అవగాహనతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకులు ప్రజల సంక్షేమానికి మరింత సమర్థవంతంగా పనిచేయగలరని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి, సామాజిక సమానత్వం సాధించడానికి కృషి చేస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరిపారు. నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బుయ్యని శివకుమార్, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ప్రార్థించారు.

## కృష్ణవేణి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్
## అక్రమ పుస్తకాల విక్రయాలపై ధర్నా.. పుస్తకాలను సీజ్ చేసిన ఎంఈవో




**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ :** ప్రైవేటు విద్యాసంస్థ అయిన కృష్ణవేణి పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు నిర్వహిస్తోందని ఆరోపిస్తూ, ఆ పాఠశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం అద్దెకు తీసుకున్న ప్రైవేట్ గదిలో నిర్వహిస్తున్న పుస్తకాల విక్రయ కేంద్రం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.
ఆందోళన అనంతరం మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) సంఘటన స్థలానికి చేరుకుని, అక్రమంగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పుస్తకాలను సీజ్ చేసినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పుస్తకాల వ్యాపారానికి పాల్పడుతోందని ఆరోపించారు. నర్సరీ విద్యార్థి నుంచి పుస్తకాల కోసమే రూ.2,070 వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు తమ ప్రాంగణంలో గానీ, బయట ప్రైవేట్ ప్రదేశాల్లో గానీ పుస్తకాలు, యూనిఫాంలు విక్రయించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాల జాబితాను మాత్రమే నోటీస్ బోర్డుపై ప్రదర్శించాల్సి ఉండగా, కృష్ణవేణి యాజమాన్యం హైకోర్టు ఉత్తర్వులు, విద్యాశాఖ మార్గదర్శకాలను బేఖాతరు చేస్తోందని ఆరోపించారు. ఎస్సీఈఆర్టీ పుస్తకాలను పక్కనబెట్టి, ప్రైవేట్ ప్రచురణకర్తల పుస్తకాలను విద్యార్థులపై బలవంతంగా రుద్దుతున్నారని అక్బర్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. అక్రమ పుస్తకాల విక్రయాలకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శి అనిల్, నాయకులు దీపక్, రాజశేఖర్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ల్యాండ్ సర్వేయర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్

**– రూ.15 వేల లంచం స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**



**ఆదాబ్ సైబరాబాద్, నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఓ అవినీతి అధికారి చిక్కాడు. ల్యాండ్ సర్వేయర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పవన్ కుమార్ రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సమాచారం మేరకు, జిల్లా కలెక్టరేట్ సమీపంలో బాధితుడి నుంచి లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి నిర్వహించి పవన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇదే వ్యవహారంలో గతంలో కూడా సదరు అధికారి రూ.20 వేల రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో రెవెన్యూ, సర్వే విభాగాల్లో మరోసారి అవినీతి అంశం చర్చనీయాంశంగా మారింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

# స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్‌పై ఎస్‌హెచ్‌ఓలకు ప్రత్యేక శిక్షణ

- పోలీస్ స్టేషన్లలో పారదర్శకత, సమర్థత పెంపు
- ఎస్పీ స్నేహ మెహ్రా దిశానిర్దేశం




**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరచడం, రికార్డుల నిర్వహణలో క్రమబద్ధత తీసుకురావడం, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పోలీసింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో "స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్" అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో పారదర్శకత పెంపొందించేందుకు నోటీస్ బోర్డుల ఏర్పాటు, స్టేషన్‌కు సంబంధించిన దాదాపు 50 రకాల కీలక రికార్డులు మరియు డిజిటల్ డేటాను క్రమపద్ధతిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్టేషన్లలో పని సామర్థ్యం, సేవల నాణ్యత పెంచేందుకు '5ఎస్' (సార్టింగ్, సిస్టమటైజేషన్, షైనింగ్, స్టాండర్డైజేషన్, సెల్ఫ్-డిసిప్లిన్) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై దృష్టి సారిస్తూ, మొబైల్ ఫ్రెండ్లీగా రూపొందించిన 'సీసీటీఎన్ఎస్ 2.0'లో వంద శాతం రియల్ టైమ్ డేటా నమోదు చేయాలని, నేరాల నియంత్రణ కోసం గ్రామాల సందర్శనలు, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా 'సురక్ష మిత్ర' మరియు 'రక్షణ నేత్రం' కార్యక్రమాల ప్రాధాన్యతను కూడా వివరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలు, కాలనీల ప్రజలను భద్రతా వ్యవస్థలో భాగస్వాములను చేయడం 'సురక్ష మిత్ర' ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే 'రక్షణ నేత్రం' కార్యక్రమం కింద గ్రామాలు, పట్టణాలు, వీధులు, కూడళ్లలో విస్తృతంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ నిఘా వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా నేరాల నియంత్రణకు మరింత బలమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వం, పౌర స్నేహపూర్వక పోలీసింగ్‌కు ఒక ఆదర్శ పోలీస్ స్టేషన్ ప్రతిబింబమని పేర్కొన్న ఎస్పీ, అధికారులు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ ఎస్. శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ అంజాయ్య, తాండూర్ డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి



**హైదరాబాద్, జూన్ 19:** సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టం గా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వే రుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి




**హైదరాబాద్ :** ఇష్టారాజ్యంగా భూ విక్రయాలకు పాల్పడుతూ హైకోర్టు చేతిలో మొట్టికాయలు తింటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌కు ఉన్న విలువలు రేవంత్ రెడ్డికి లేవని, సీఎం వ్యవహారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు సిగ్గుపడే విధంగా ఉందని విమర్శించారు. సీఎం అనే పదాన్ని తీసేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మార్చుకోవాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బెదిరించి ప్రయివేటు భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ దేశంలో అతి పెద్ద భూ కుంభకోణమని పేర్కొన్నారు. హిల్ట్ పేరుతో 6 లక్షల కోట్ల రూపాయల దందా చేస్తున్నారని పేర్కొన్నారు. హిల్ట్ పాలసీపై ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తామని హెచ్చరించడంపై మండిపడ్డారు. పేద ప్రజలు బంజారాహిల్స్‌లో ఉండవద్దా...? అంటూ ప్రశ్నించారు. ఏసీబీ ఆఫీసు ముందు ఉన్న భూమిని వేలానికి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌ది ప్రజా పాలన కాదు. ప్రజా దోపిడీ పాలన ని విమర్శించారు. కేంద్రం కోటా ప్రకారమే ధాన్యం కొంటామని చేసిన ప్రకటననురైతులు రోడ్ల మీదకు రాకముందే ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ జూన్ 25 నుంచి వెబ్ ఆప్షన్లు

తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ ఈరోజు నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈరోజు నుంచి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, క్యాస్ట్, ఇన్‌కమ్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. కాలేజీలు, కోర్సుల కోసం వెబ్ ఆప్షన్లు : ఈసారి కొత్తగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. జూన్ 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఇదీ షెడ్యూల్...జూన్ 19 నుంచి 28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి. 22 నుంచి 29 : సర్టిఫికెట్ వెరిఫికేషన్. జూన్ 25 నుంచి జులై 01: వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ. జులై 4వ తేదీలోపు : మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 5 నుంచి 7 : అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం, లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్ వంటివి చేసుకోవచ్చు. జులై 10లోపు : ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు24వ తేదీ నాటికి స్పష్టత : ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో 1,44,704 మంది కనీస అర్హత మార్కులు సాధించారు. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరానికి సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది. వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ : కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనుంది. సంబంధిత తహసీల్దారు ఇచ్చిన తాజా ఇన్‌కమ్ సర్టిఫికెట్‌ను సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే ఉపకార వేతనాలను పొందేందుకు విద్యార్థులు అర్హులు అవుతారు. గ్రామీణ, పట్టణ, నగర అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తింస్తుందని ప్రభుత్వం పేర్కొంది. వారికి మొత్తం ప్రభుత్వమే చెల్లింపు : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ప్రస్తుతం ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను సర్కారే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించేందుకు అవకాశం ఉంది. వారం రోజుల్లోనే ఫలితాలు : ఎప్‌సెట్ (జూఘ్రాజజు) ఫలితాలను మే 17వ తేదీన అధికారులు విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్‌లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 1,44,704 మంది మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే, 73,294 మంది ప్రవేశాలకు అర్హత సాధించారు. ఈసారి ఎప్‌సెట్ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే ఫలితాలను ప్రకటించారు.




# మాదక ద్రవ్యాల రవాణాకు సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా 'ఈగల్' నివేదికలో నమ్మలేని నిజాలు



టెక్నాలజీ ప్రపంచాన్ని మార్చేస్తే, అదే టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న మైండ్ బ్లోయింగ్ ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. పేరు, అడ్రస్‌కు పొంతన ఉండదు. కేవలం మీ చేతిలో ఉన్న మొబైల్‌లో ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు మత్తు పదార్థాలు నేరుగా మీ ఇంటి తలుపు తడుతున్నాయి. ఏకంగా మనం రోజువారీ వాడే క్యాబ్, డెలివరీ అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగుతున్న ఈ సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా ఏంటి? ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు ఈగల్ అధికారులు నివేదికలో బయటపెట్టిన ఆ నమ్మలేని నిజాలు ఏంటనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. డార్క్‌వెబ్ వేదికగా ఈ దందా : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్?వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కస్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును తెచ్చుకుంటున్నారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయం : హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్‌లాగా ఇంటికే సరఫరా చేస్తున్నా రు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర : కొకైన్, హెరాయిన్ వంటి ఖరీదైన మత్తుమందుల సరఫరాలో ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర అని ఈగల్ నివేదిక వెల్లడించింది. ఒకే వ్యక్తి వేర్వేరు దేశాల నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి వస్తున్నారని తేలింది. ఒకవేళ దొరికిపోతే ఒక దేశం పాస్‌పోర్టును బయటపెట్టి బెయిల్ రాగానే మరో దేశం పాస్‌పోర్టుతో పారిపోతున్నారని అధికారులు నిర్ధారించారు."అఫెండర్ మొదట దొరికాడు అంటే ఫారెన్? రెసిడెన్స్? రిజిస్ట్రర్? ఆఫీస్? ప్రతి రాష్ట్రంలో ఉంటుంది. వారికి వీళ్లను అప్పగించాలి. అప్పుడు వారు డిటెన్షన్?కు ఏర్పాటు చేస్తారు. అయితే ఇలా దొరికిన వారి డేటా అంతా డిజిటల్? కాదు, కాబట్టి వాళ్లు వేరే పాస్?పోర్ట్? తీసుకుని మళ్లీ వస్తారు" - వివేకానందరెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ డీసీహవాలా మార్గంలో రూ.కోట్లు : కేటుగాళ్లు మత్తు మందుల విక్రయంతో ఆర్జించిన రూ.కోట్లాది మొత్తాన్ని హవాలా మార్గంలో తమ దేశాలకు చేరవేస్తున్నారు. నైజీరియా నుంచి దుస్తుల కొనుగోళ్ల కోసం వచ్చే వ్యాపారులకు డ్రగ్స్ విక్రేతలు ఇక్కడి డబ్బును ఇవ్వడం, వారు ఆ డబ్బుతో దుస్తులు కొని నైజీరియాకు ఎగుమతి చేయడం, తిరిగి అక్కడ ఆ సరుకు అమ్మిన సొమ్మును డ్రగ్ కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోందని అధికారులు చెబుతున్నారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్




**హైదరాబాద్, జూన్ 19:** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాద కరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# మళ్లీ పెరిగిన ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర



**(మహబుబాబాద్):** మహబుబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఆర్ఎన్ఆర్ ధాన్యం ధరలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయి. గురువారం మార్కెట్‌కు 27 మంది రైతులు 643 బస్తాల ధాన్యం తీసుకురాగా, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని ఈ-వేలంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.3,236, కనిష్ఠంగా రూ.1889, సగటున రూ.2721 ధరలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో ఆల్‌టైం రికార్డు గరిష్ఠ ధర నమోదు కావడం విశేషం. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి చెందిన మహిళా రైతు ఆగె మోహనమ్మ ఆరు బస్తాల ధాన్యం తీసుకురాగా, క్వింటాకు రూ.3236 ధర రావడంతో ఆమె హర్షం వ్యక్తం చేస్తోంది. గరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం ధర రూ.3వేల మార్కుగరిష్ఠ ధర ఒకే రైతుకు దక్కినప్పటికీ ధాన్యం దాటింది. ఇక సగటు ధర బుధవారం రూ.2,589 ఉండగా తాజాగా రూ.2,721కి పెరగడం గమనార్హం.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు. రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసును పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు. కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

## మలేషియా మోడల్‌పై ఏపీ ఫోకస్.. బుకిత్ తగర్‌లో నారాయణ పర్యటన

**మలేషియా/అమరావతి, జూన్ 19:** మలేషియాలో ఏపీ మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి అధ్యయనం చేశారు.భూమి, నీరు కలుషితం కాకుండా వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో మంత్రికి అధికారులు వివరించారు.



(శుక్రవారం) సాయంత్రం బెర్జయ గ్రూప్ నిర్మిస్తున్న హౌసింగ్ ప్రాజెక్టులను పరిశీలించనున్నారు. బెర్జయ గ్రూప్.. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండేలా ఇళ్లను నిర్మిస్తోంది. అలాగే సాయంత్రం సన్ వే, గముడా ప్రాజెక్టుల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశంకానున్నారు.

## జగన్ సర్కార్ హయాంలో కొడాలి నానిపై కేసు

**అనుమతి:** మాజీ మంత్రి కొడాలి నాని పై జగన్ సర్కార్ హయాంలో నమోదైన కేసు మరోసారి తెరపైకి వచ్చింది. 2021లో పంచాయతీ ఎన్నికల సమయంలో నమోదైన కేసులో ప్రాసిక్యూషన్‌కు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో కొడాలి నాని చంద్ర బాబుతో పాటుగా అప్పటి ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌పై వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం నుంచి చంద్రబాబును వెళ్లగొట్టాలని.. నిమ్మగడ్డ రమేష్ కు దురుద్దేశాలు ఆపాదిస్తూ కామెంట్స్ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి వ్యాఖ్యలు చేసినందుకు కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని అప్పటి రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ కమిషనర్ కృష్ణా జిల్లా ఎస్పీకి నివేదిక



ఇచ్చారు. కొడాలి నానిపై 2021 ఫిబ్రవరి 16న స్థానిక న్యాయస్థానం అనుమతితో గుడివాడ పోలీసులు కేసు నమోదు చేశారు.కొడాలి నాని మంత్రి పదవిలో ఉండటంతో ఈ కేసుపై కోర్టులో విచారణ చేయాలంటే ప్రాసిక్యూషన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వకపోవడంతో పోలీసులు ఛార్జ్‌షకోర్టులో విచారణ చేయాలంటే ప్రాసిక్యూషన్ ట్ దాఖలు చేసినా ఈ కేసు విచారణను కోర్టు స్వీకరించలేదు. అప్పటి నుంచి ఈ కేసు పెండింగ్‌లో ఉండిపోయింది. తాజాగా కృష్ణా జిల్లా కలెక్టర్ ఈ కేసుకు సంబంధించి ప్రతిపాదనల్ని పంపారు. వీటిని ప్రభుత్వం పరిశీలించి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని నిర్ధారించి నానిపై కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాసిక్యూషన్‌కు అనుమతి రావడంతో కోర్టులో విచారణ ప్రారంభంకానుంది.

## ‘తప్పు చేసినవారిని ఉపేక్షించం’ - సాయికృష్ణ కుటుంబసభ్యులకు సీఎం చంద్రబాబు భరోసా

**అనుమతి:** రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో మరో కీలక పరి ణామం చోటు చేసుకుంది. సాయికృష్ణ తల్లి విజ యలక్ష్మి, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చం ద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, విజయలక్ష్మికి ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సాయికృష్ణ అదృశ్య ఘటనపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు చేయిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే సీఐని సస్పెండ్ చేయటంతో పాటు దర్యాప్తు వేగవంతం చేశామని తెలిపారు. తప్పుందని తేలితే ఎంతటివారైనా ఉపేక్షించనని సీఎం స్పష్ట ం చేశారు. సాయికృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సీఎం వద్దకు తీసుక ొచ్చారు.సాయికృష్ణ నివాసానికి దర్యాప్తు బృందం : మరోవైపు విజయవాడ కృష్ణలంకలో సాయి కృష్ణ అదృశ్యం మిస్టరీ కేసులో పోలీసులు స్పీడ్ పెంచారు. సాయికృష్ణను లాకప్‌డెత్ చేశారని ఆరో



పణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజుపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారిగా రాజమహేంద్రవరం ఎస్పీ నరసింహకిశోర్‌ను నియమించారు. ఈ క్రమంలోనే ఏసీపీ దైవ ప్రసాద్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలు నేడు సాయికృష్ణ నివాసానికి వెళ్లారు. ఆ సమయంలో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఆసుపత్రికి వెళ్లడంతో పోలీసులు వేచి చూశారు. తిరిగి వచ్చాక విజయలక్ష్మితోపాటు మరో ఇద్దరు కుటుంబ సభ్యుల స్టేటమెంట్ రికార్డ్ చేసినట్లు ఏసీపీ దైవప్రసాద్ చెప్పారు. అలాగే ముగ్గురు ఫోరెన్సిక్ సభ్యులు కృష్ణలంక ్రాకు వెళ్లి ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చురుగ్గా సాగుతోందని సాయికృష్ణ కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.సీఐ నాగరాజుపై కేసు నమోదు : సాయికృష్ణ అదృశ్యం కేసులో మరో పరిణామం చోటు చేసుకుంది. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో సాయికృష్ణ మాయమైన ఘటనకు సంబంధించి ఇప్పటికే సస్పెన్షన్‌కు గురైన మాజీ సీఐ నాగరాజుపై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడైన మాజీ సీఐ నాగరాజుపై కృష్ణలంక పోలీసులు పలు తీవ్రమైన 127(4), 127(6), 103(1), 238 బీఎన్?ఎస్ సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు.విచారణ ఈనెల 29కి వాయిదా: మరోవైపు ఈ వివాదంపై స్పందించిన హైకోర్టు, సాయికృష్ణను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశిం చింది. అయితే గాదె సాయికృష్ణ ఆచూకీ కోసం లభ్యం కాలేదని పోలీసుల తరఫున న్యాయవాది హైకోర్టుకు నివేదించారు. సాయికృష్ణని వెతికేం దుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కోర్టు ముందు హాజరుపరిచేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దీంతో విచారణ ఈనెల 29కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈలోపు ఆచూకీ దొరికితే తమ ముందు హాజరుపరచాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఇటీవలే ఉత్తుర్వులిచ్చింది.

## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

**శ్రీకాకుళం, జూన్ 19:** కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నా మని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్య క్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాక ుళం నగరంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ‘కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి’ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణి హారమైన మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు



సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు.జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. అందువల్ల దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడికి రిలీఫ్

**అమరావతి, జూన్ 19:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఉపశమనం లభించింది. గండిపేట భూకబ్జా కేసులో బొల్లా బ్రహ్మనాయుడుకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశించింది. రూ. 20 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. గండిపేటలో రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు.. నకిలీ జీవోలు సృష్టించారని బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదైంది. హైదరాబాద్ శివారు ప్రాంతంలోని గండిపేటలో 9 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు జరిగిన తెర వెనుక మంత్రాంగంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించినట్లు సైబరాబాద్ పోలీసులు భావిస్తున్నారు.ఈ క్రమంలోనే బొల్లా బ్రహ్మనాయుడును తెలంగాణ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బ్రహ్మనాయుడు పోలీస్ కస్టడీ ముగిసింది.కోర్టు మూడు రోజుల కస్టడీకి అప్పగించటంతో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ



పోలీసులు మంగళవారం నుంచి ఆయనను విచారించారు. విచారణ ముగిసిన అనంతరం బ్రహ్మనాయుడికి వైద్య పరీక్షలు చేయించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. బెయిల్ లభించటంతో జైలు నుంచి విడుదల కానున్నారు.రంగారెడ్డి జిల్లా గండిపేటలోని 18వ సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు నకిలీ జీవోల సృష్టి, వీటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయటం వెనుక బ్రహ్మనాయుడు పాత్ర ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి రూ. 1.25 కోట్లను బదిలీ చేయటం కూడా అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఈ కేసులో బొల్లా బ్రహ్మనాయుడు సహా మొత్తం 9 మందిపై కేసులు నమోదయ్యాయి.

## ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ మరోసారి పొడిగించిన ఏపీ సర్కార్

**అమరావతి, జూన్ 19:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వివాదాస్పద కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్‌ను మరోసారి పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) జీ.సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 4 వరకు సస్పెన్షన్ కొనసాగింపుతాజా ఉత్తర్వుల ప్రకారం.. విశాల్ గున్ని సస్పెన్షన్‌ను 2026 సెప్టెంబర్ 4 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసు విచారణ పూర్తయ్యే వరకు లేదా సెప్టెంబర్ 4వ తేదీ వరకు (ఏది ముందైతే అది) ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 469/2024 కేసులో విశాల్ గున్నిపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.విశాల్ గున్ని సస్పెన్షన్ కాలపరిమితిపై నిర్ణయం తీసుకునేందుకు 2026 జూన్ 12న ఉన్నత స్థాయి రివ్యూ కమిటీ సమావేశమైంది. ఈ



సమావేశంలో కమిటీ పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ సస్పెన్షన్‌ను పొడిగించాలని సిఫార్సు చేసింది. విశాల్ గున్ని ప్రస్తుతం ఉన్నత పోలీస్ హోదాలో ఉన్నందున, ఒకవేళ ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేస్తే కేసులోని సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని కమిటీ అభిప్రాయపడింది. ఆయన విధుల్లోకి వస్తే ప్రస్తుతం జరుగుతున్న క్రిమినల్ కేసు విచారణ సజావుగా సాగకపోవచ్చని, విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని కమిటీ వ్యాఖ్యానించింది. కమిటీ ఇచ్చిన నివేదిక, ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ అండ్ అప్పీల్) రూల్స్-1969 నిబంధనలను పరిశీలించిన ప్రభుత్వం, సస్పెన్షన్ కొనసాగింపునకు ఆమోదం ముద్ర వేసింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని వివాదాస్పద పరిణామాలు, ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసు వంటి వ్యవహారాల్లో ఐపీఎస్ అధికారుల పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణను వేగవంతం చేస్తూ, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే విచారణ ఎదుర్కొంటున్న విశాల్ గున్నిపై సస్పెన్షన్ వేటు వేయగా, ఇప్పుడు దానిని మరికొంత కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## రూ.27 కోట్లతో అరణ్యారామం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**గుంటూరు :** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వన్యప్రాణుల సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం అటవీ శాఖ ప్రాంతంలో ‘అరణ్యారామం’ అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నా



రుశిక్షణ కేంద్రానికి అడుగులు: భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ అనంతరం ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు. అరణ్యారామం డిజైన్లను పరిశీలించారు. అక్కడ కల్పించబోయే సౌకర్యాలు, అందించే శిక్షణ గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని దూలపల్లిలో అటవీ అధికారుల శిక్షణ కేంద్రం ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత శిక్షణకు సరైన సౌకర్యాలు లేక ఇబ ్బందులు పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరణ్యారామం పేరుతో శిక్షణ కేంద్రానికి అడుగులు పడ్డాయి.పాల్గొన్న మంత్రులు: అరణ్యారామం భూమిపూజ అనంతరం అటవీ శాఖ సిబ్బందితో కలిసి పవన్ ఫొటోలు దిగారు. అటవీ శాఖ తరఫున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్వయంగా ఓ మొక్క నాటి ప్రారంభించారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అటవీ శాఖ స్పెషల్ సెక్రటరీ కాంతి లాల్, దండి అటవీ దళపతి చలపతిరావు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఎలాంటి యుద్ధ వాతావరణం కనిపించకూడదు. వాటి వల్ల మనుషులకు, మనుషుల వల్ల వాటికి ఎలాంటి ప్రాణాపాయం ఉండకూడదు. ఈ లక్ష్యాలతోనే రూపుదిద్దుకుంది ప్రాజెక్టు (. దీనికి గతంలోనే ఉపముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

## ప్రకాశం జిల్లాలో విషాదం.. ముగ్గురు కూతుళ్లకు విషమిచ్చి, తండ్రి ఆత్మహత్య



**ప్రకాశం, జూన్ 19:** జిల్లాలోని చీమకుర్తి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కన్నబిడ్డలకు రక్షణగా నిలవాల్సిన తండ్రే తన ముగ్గురు కుమార్తెలకు విషమిచ్చి చంపి, ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చీమకుర్తి మండలం అగ్రహారం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తికి, అతడి భార్యకు మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య తనను వదిలి వెళ్లిపోవడంతో భర్త తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో తన ముగ్గురు కూతుళ్లు.. గోచిత(13), పూజిత(11), లోకిత శ్రీ ( 8) కి బలవంతంగా విషం తినిపించి, తర్వాత తానూ విషం తాగి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL-MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com